శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 21140 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయం లో 55.816 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 50, ఎస్ఎఫ్సికి 340, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.350 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# జీవితంలో పెరోల్‌కి సిఫార్సు చేయను

- రాజకీయ దుష్ప్రచారానికి కౌంటర్
- రూరల్ వైసీపీ ఇంచార్జ్ నోరు అదుపులో పెట్టుకోవాలి
- రూరల్ ఎమ్మెల్యే కొట్టం రెడ్డి శ్రీధర్ రెడ్డి




**నెల్లూరు రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేయడమేనని, అందుకే ఇకపై ప్రజా సమస్యలపైనే దృష్టి పెట్టబోతానని తెలిపారు. శ్రీకాంత్ పెరోల్ వ్యవహారంలో తాను ఇచ్చిన సిఫార్సు లేఖపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు అప్రజాస్వామికమని ఆయన ధీటుగా స్పందించారు. జూలై 16న అధికారులు నా లేఖనే తిరస్కరించారు. అయినా జూలై 30న పెరోల్ మంజూరు చేశారు. లేఖ ఇవ్వడం తప్పైతే అధికారంలో ఉన్నప్పుడు మీ ఎమ్మెల్యేలు ఇచ్చిన లేఖలతో పెరోల్ ఎలా మంజూరు అయ్యింది? అని ప్రశ్నించారు. ఇకపై ఎవరికి పెరోల్ కేసులో సిఫార్సు లేఖలు ఇవ్వబోనని స్పష్టం చేస్తూ – రాజకీయాల్లో నేనింకా విద్యార్థినే, ప్రతీ అనుభవం నాకు పాఠం నేర్పిస్తుంది అన్నారు. అలాగే గతంలో వైసీపీ ఇంచార్జ్ హయాంలో నెల్లూరు రూరల్లో జరిగిన హత్యలు, ఇసుక–గ్రావెల్ స్మగ్లింగ్ గురించి సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకరిని అయినా వేధించామా? దాడులు చేశామా? కానీ మీరు అధికారంలో ఉండగా మా కుటుంబాన్ని, మా నాయకులను ఎలా వేదించారో గుర్తుంచుకోండి. ప్రతీకారం తీర్చుకోవాలనుకునే వాడిని అయితే చుక్కలు చూపించేవాడిని. అయితే చంద్రబాబు ఆదేశాలతో మేము కట్టుబడి ఉన్నాం. ఆయన గీత దాటితే మేము కూడా మోనం వహించం, అని హితవు పలికారు. నా వెంట నడిచిన కార్యకర్తల ఆర్థిక ఇబ్బందులు తీర్చడానికి నేను వ్యక్తిగతంగా చేయూతనిచ్చాను. పార్టీ కార్యకర్తల పరిస్థితి తెలుసుకోవడమే నాయకుడి బాధ్యత అని చెప్పారు. చివరగా వైసీపీ నేతలను ఉద్దేశించి "ప్రజలకు అవసరమైనది ఆరోగ్యకర రాజకీయాలు. నన్ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవద్దు, అవసరమైతే మీ భాషలోనే పదింతలు మాట్లాడగలను అని హెచ్చరించారు.

## డిసిపల్లిలో ముగిసిన పొగాకు వేలం ప్రక్రియ

- 165 కోట్ల రూపాయల విలువైన పొగాకు కొనుగోలు





**మర్రిపాడు , ఆగస్టు23,ప్రభాతవార్త :** జిల్లాలోని మర్రిపాడు మండల పరిధిలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో వేలం ప్రక్రియ శనివారంతో పూర్తయింది. ఈ వేలం కేంద్రంలో 165,63,02,771రూపాయల విలువైన పొగాకు కొనుగోళ్ళు జరిగినట్లు పొగాకు వేలం కేంద్ర నిర్వహణాధికారి టి.రాజశేఖర్ తెలిపారు. వేలం ముగింపు సందర్భంగా ఆయన విలేకర్లతో మాటాడుతూ మార్చి 9న వేలం కేంద్రం ప్రారంభమై 127రోజులపాటు వేలం ప్రక్రియ సాగిందన్నారు. ఈ ప్రక్రియలో 23కంపెనీలకు చెందిన పొగాకు కొనుగోలు దారులు పాల్గొన్నారన్నారు. వేలానికి 80,681బేళ్ళను అనుమతించగా అందులో 24,700బేళ్ళను వివిధ కారణాల వలన తిరస్కరించామన్నారు. వీటిలో నోసేల్ 4,836, నోబిడ్ 14,463, ఆర్ఆర్ 1459,సిఆర్ 2755, బిఆర్ 1188 ఉన్నాయన్నారు. 55,980బేళ్ళను వేలం ప్రక్రియ లో కొనుగోలు దారులు కొనుగోలు చేశారన్నారు. దీంతో 7.3మిలియన్ కిలోల పొగాకును విక్రయించగా 165కోట్ల 63లక్షలా 2వేల, 771రూపాయల కొనుగోళ్ళు జరిగాయన్నారు. వేలంలో గరిష్టధర కేజి కి 291రూపాయలు, కనిష్ట ధర 17రూపాయలు, సగటు ధర 235-29రూపాయలుగా నమోదైందని రాజశేఖర్ తెలిపారు. డిసిపల్లి వేలం కేంద్ర పరిధిలో 1747.50బ్యారన్లకు చెందిన 2081మంది రైతులు తమ ఉత్పత్తులను డిసిపల్లి వేలం కేంద్రం ద్వారా విక్రయించారని ఆయన తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు పొగాకుబోర్డు అన్నివిధాల చర్యలు తీసుకుందన్నారు. పొగాకు వేలం కేంద్రంలో పొగాకు సూర,పండుగుళ్ళను విక్రయించామన్నారు. ఈసంవత్సరం ఎలాంటి అడ్డంకులు, ఆటంకాలు లేకుండా రైతులు తాము పండించిన పొగాకును విక్రయించుకున్నారన్నారు. పొగాకుబోర్డు అధికారికంగా నిర్ణయించిన లక్ష్యం మేరకు శనివారంతో కొనుగోలు ప్రక్రియ పూర్తయిందన్నారు. రైతువద్ద మిగిలి ఉన్న అదనపు పొగాకు కొనుగోళ్ళకడు భారత పొగాకుబోర్డు అనుమతించిన వెంటనే పొగాకు కొనుగోళ్ళను తిరిగి ప్రారంభిస్తామని రాజశేఖర్ తెలిపారు.

## త్వరలో నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం




**నెల్లూరు అగ్రికల్చర్, ఆగస్టు 23, ప్రభాతవార్త** నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి పాలనా పగ్గాలను అప్పగించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రభుత్వం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ తుది జాబితా విడుదల చేసిన నేపథ్యంలో మరో నాలుగు రోజుల్లో కమిటీ ప్రమాణ స్వీకారం జరగనుంది. దీనిపై తాజాగా ఎంపికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మనుబోలు శ్రీధర్‌రెడ్డి, నెల్లూరులోని మద్రాసు బస్టాండ్ వద్దనున్న అగ్రికల్చర్ మార్కెట్‌కమిటీ కార్యాలయాన్ని శనివారం సందర్శించారు. ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై కార్యాలయ సిబ్బందితో చర్చించారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌తో మాట్లాడారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో ఈ నెలాఖరులోపే తమ ప్రమాణ స్వీకారం ఉంటుందని శ్రీనివాస్‌తో తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లను అన్వేషించడం జరుగుతుందని మార్కెట్‌కార్యాలయ సిబ్బంది అందుకు అనుగుణంగా సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఘన సన్మానం



**వింజమూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శనివారం సాయంత్రం వింజమూరు కోఆపరేటీవ్ సొసైటీ నూతన డైరక్టర్‌గా ఎంపికైన గని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సొసైటీ డైరక్టర్ పదవి రావడానికి సహకరించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గని శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఎమ్మెల్యే పేరును అలాగే స్థానిక నాయకుల పేర్లను నిలుపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి,, సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజారావు, సీనియర్ తెలుగుదేశం నేతలు చేబ్రోలు వసంతరావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, బలుమూరి సుబ్బారావు, గోసు మమేష్ యాదవ్, భోజనపు ఆనంద్, మండవ బాలయ్య, షేక్ బాదుల్లా, దొరస్వామి నాయుడు, వెలుగోటి కిశోర్, జూపల్లి బాలాజీ, షేక్ బాజీ, తిరుపతి ఆచారి, కటకం ప్రసన్న కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీపీఆర్ వికాస్‌తో యువతకు ప్రోత్సాహం

- ఇందుకూరుపేట మండల యువతకు క్రీడా కిట్ల పంపిణీ
- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలి




**ఇందుకూరుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. అందుకే వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ వికాస్ కార్యక్రమం కింద ఇందుకూరుపేట మండల యువతకు క్రీడా కిట్లు అందజేసినట్లు ఆమె చెప్పారు. శనివారం నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో మండలయువతకు 35 క్రికెట్, 35 వాలీబాల్ కిట్లను యువతకు స్థానిక నాయకుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ వికాస్ పేరుతో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. యువత క్రీడల్లో రాణిస్తూ అటు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. క్రీడల్లో యువత రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ ఏకొల్లు పవన్‌రెడ్డి, రావిళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్‌బాబు, దాసరి విజయ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడండి పోరాడండి గెలవండి : ఎమ్మెల్యే



**బుచ్చి ఆగష్టు 23 ప్రభాతవార్త** గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఈషా పౌండేషన్ వారికి ధన్యవాదాలు, మహాశివరాత్రి సందర్భంగా భారతీయ ఆధ్యాత్మిక వైభవాన్ని విశ్వవ్యాప్తంగా చేస్తున్న ఘనత వారిదేనని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని డిఎల్ఎన్ఆర్ హైస్కూల్ గ్రౌండ్స్ లో ఈషా పౌండేషన్ వారు గ్రామోత్సవం పేరుతో నిర్వహిస్తున్న వాలిబాల్,త్రోబాల్ జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ జ్యోతిని ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈషా పౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాళెంలో జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచి సెప్టెంబర్ 21 న కోయం బత్తూర్‌లో జరిగే పైనల్స్ లో విజయ పతాకం ఎగుర వేయాలని క్రీడాకారులకు ఆశీస్సులు అందించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, టిడిపి నగర అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, నాయకులు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వద్దు

- ప్రణాళికాబద్ధంగా వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేయండి
- మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 23,ప్రభాతవార్త :** వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహించరాదని, నిర్ణీత సమయంలోగా పనులన్నీ నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంట్రాక్టర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా స్థానిక ఇరుకళల పరమేశ్వరి ఆలయం సమీపంలోని గణేష్ నిమజ్జనం ఘాట్, పెన్నా బ్యారేజీ తిక్కన పార్కు వద్ద నిమజ్జనం కోసం పనులను వేగవంతం చేయాలని మేయర్ సూచించారు. అదేవిధంగా వర్షాల నేపథ్యంలో నగరవ్యాప్తంగా లోతట్టు ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను మేయర్ సూచించారు. భారీ వర్షాలకు అండర్ బ్రిడ్జి ప్రాంతాలలో వర్షపు నీరు చేరి రవాణాకు అడ్డంకిగా మారకుండా అప్రమత్తంగా ఉండి అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది విధులను నిర్వర్తించాలని ఆదేశించారు. వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా అన్ని ప్రాంతాలలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేలా ఎప్పటికప్పుడు తాగునీటి క్వాలిటీ చెక్ చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రతి సోమవారం అందుకునే విజ్ఞప్తులను నిర్దేశించిన గడువు లోపల పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు. నగరవ్యాప్తంగా అన్ని ప్రధాన మార్గాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి 1 సంవత్సరం కావస్తున్న పనులు ప్రారంభించకపోవడం, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి చేయవలసిన ప్రతిపాదనల ఆలస్యంపై మేయర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పై కార్యక్రమం లో ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈఈ లు ,డీఈ లు,ఏఈలు, సూపరింటెండెంట్ , పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ ,డీఈ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సౌమ్యుడు

- జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి





**కావలి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సౌమ్యుడని 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసిన వ్యక్తిపై కేసులు నమోదు చేస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై అక్రమంగా కేసులు పెట్టిన సందర్భంగా శనివారం కాకాని గోవర్ధన్ రెడ్డి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన సతీమణి ఆదిలక్ష్మిని పరామర్శించి కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాకాని మాట్లాడారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అక్రమంగా కేసులు బరాయించడం ఆనవాయితీగా మారిపోయినదన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాధారణ నాయకుల దగ్గర నుంచి శాసనసభ్యులు, మంత్రులు గా గత ప్రభుత్వంలో పనిచేసిన వారందరినీ టార్గెట్ చేసి ఒక పథకం ప్రకారం చిత్రహింసలకు గురి చేయడం దురదృష్టకరమన్నారు, కావలి ఎమ్మెల్యే మీద హత్యాయత్నానికి ప్లాన్ చేశారని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ముద్దాయిగా ఎఫ్ఐర్ లో చూపించడం జరిగిందన్నారు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మర్డర్ చేసే మనస్తత్వం కలవాడా అన్న ఆలోచన ఎవరికి ఉండదన్నారు ఎమ్మెల్యేని హత్య చేయాలని ఉంటే ఎవరూ లేని క్వారీ వద్దకు వెళ్లి ప్లాన్ చేస్తారో ఆలోచించవలసిన విషయం పోలీసులు మీద ఉందన్నారు దొంగతనం చేసిన దొంగ మాటలు చెప్పిన అతికినట్లు గానే ఉండాలన్నారు ఎమ్మెల్యే ఇంటి వద్దకు వచ్చి డ్రోన్లు ఎగరవేస్తే హత్య ప్రయత్నానికి అర్థం ఉంటుందని ఏమీ లేకుండా తప్పుడు కేసులు బనాయించడం ఏంటని ప్రశ్నించారు ఈ నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా ప్రశ్నించే హక్కు బాధ్యత ఉందా లేదా అని కూటమి ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు అక్రమంగా మైనింగ్ జరుగుతుందని సమాచారం ఉన్నందున దాని పూర్వపరాలు తెలుసుకోవడానికి అధికారపక్షంలో ఉండే వారిని ఎండగట్టేందుకు ప్రధానమైన బాధ్యత అన్నారు ప్రజలకు నిజాలు తెలియాల్సిన బాధ్యత ప్రతిపక్షం మీద ఉన్నందున క్వారీ వర్ధ ఏమేమి జరుగుతుందో చూడడం జరిగిందన్నారు ప్రజలకు ఇవ్వవలసిన హామీలు ఇవ్వకుండా అక్రమంగా వైసిపి నాయకులు మీద అక్రమ కేసులు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు రాజ్యాంగానికి భిన్నంగా ఒక వర్గానికి కుమ్ము కాస్తూ పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు ఈ జిల్లా ఎస్పీకి జీతం దండగ అని అక్రమ కేసులు పెట్టడం తప్ప ప్రజలకు ఎటువంటి న్యాయం జరగదన్నారు మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి జరిగితే ఎవరు దాడి చేశారు ఇంతవరకు పోలీసు వ్యవస్థ గుర్తించలేదన్నారు అదే వైసిపి నాయకులు మీద కేసులు పెట్టడానికి పోలీసులకు ఎక్కడ లేని ఉత్సాహం వస్తుందన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబానికి అండగా ఉండాలని కూడా చెప్పడం జరిగిందన్నారు మాకు ఉన్న ధైర్యం మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు ఆయన పరిపాలనలో ఈ రాష్ట్రం ఏ విధంగా ఉందో చెప్పనవసరం లేదని తెలియజేశారు చెప్పిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసిన వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు ప్రస్తుతం చెప్పిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని అంటే అక్రమ కేసులు పెడుతూ డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారన్నారు వీటిని లెక్కచేయకుండా తప్పనిసరిగా ప్రజల పక్షాన నిలబడి అక్రమంగా, అవినీతికి పాల్పడే వారికి తగిన బుద్ధి చెప్పే విధంగా మా పోరాటాలు కొనసాగుతాయి అన్నారు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తాత్కాలికంగా లేకపోయినా ఈ నియోజకవర్గ ప్రజల హక్కులు కాపాడుకోవడానికి ప్రకృతి సహజ వనరుల దోపిడి ని నివారించడానికి ప్రయత్నం చేస్తూనే ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు కనమర్లపూడి వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, కావలి మండల వైసీపీ అధ్యక్షులు జంపాని రాఘవులు, బోగోలు మండలం వైసిపి అధ్యక్షులు వీర రఘు, వైసిపి నాయకులు దామిశెట్టి సుధీర్ నాయుడు, నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి,షాహుల్ తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టంగుటూరి ప్రకాశంకు ఘన నివాళి



**నెల్లూరు క్రైం, ఆగష్టు 23, ప్రభాతవార్త :** టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శనివారం తన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి జిల్లా యస్.పి. జి. కృష్ణ కాంత్ ఘన నివాళులు అర్పించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సర్వ త్యాగనిరతిని, దేశభక్తిని, నిరాడంబరతను, ప్రజా సంక్షేమ దృష్టిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన మహోన్నత వ్యక్తి, తెలుగువారు గర్వించదిగన మహనీయులు ప్రకాశం పంతులు అని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## కలువాయిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ర్యాలీ




**కలువాయి ఆగష్టు 23 ప్రభాతవార్త** స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కలువాయిలో శనివారం ర్యాలీ నిర్వ హించారు. ఈకార్యక్రమంలో పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధన కొరకు సంకల్పం తీసుకుంటు స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు. ఈకా ర్యక్రమంలో పాల్గోన్న డిప్యూటి ఎంపిడిఒ జి.వి రమేష్ బాబు ,పంచాయితీ కార్యదర్శి సుధాకర్, లు మాట్లాడుతు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతల ప్రాధాన్యతలను అదే విధంగా వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యల గురించి,వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు.ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయాలల సిబ్బంది మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, బివిఎన్ఆర్ జడ్పి హైస్కూల్, విద్యార్దులు ఉపాద్యాయులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## చేజర్లలలో స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్రపై అవగాహన ర్యాలీ




**చేజర్ల ఆగష్టు 23 ప్రభాతవార్త** మండల కేంద్రమైన చేజర్ల గ్రామ పంచాయితీలో శనివారం స్వర్ణాంధ్ర,స్వచ్ఛంధ్ర కార్యక్రమంపై ఎంపిడిఒ అమర్ ఆద్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ అవగాహన ర్యాలీ ఎంపిడిఒ ఆఫీసు వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతు మురుగునీటి కాలువలను శుభ్రపరచడం ద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా నివారించ వచ్చునని అన్నారు. క్లోరినేషన్ తప్పకుండా నిర్వహించాలన్నారు. దోమలు రహిత గ్రామాలకోసం ప్రజులు భాగస్వామ్యం కావాలని తెలిపారు. నీరు నిలువ వున్న ప్రదేశాలలో క్లోరినేషన్ చేయకుంటే అంటు వ్యాధులు ప్రబలుతాయని అవగాహన కల్పించారు. గృహాలలో ప్లాస్టిక్ బాటిల్స్ లాంటివి ఉంటే బయట చెత్తకుండిలో పారవేయాలని తెలియజేశారు.ఎంపిడిఒ కార్యాయల యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుపంచాయితీ కార్యదర్శులు, శ్రీను, విద్యార్దులు,ఎంపిడిఒ సిబ్బంది పాల్గోన్నారు.

## ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు



**సీతారామపురం ఆగష్టు 23 ప్రభాతవార్త** ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జీవితం అడుగడుగున ఆదర్శ మని ఎంపిడిఒ ఎం సాయి ప్రసాద్ పేర్కున్నారు. శనివారం టంగుటూరు ప్రకాశం పంతులు 150 జయంతి వేడుకలను స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా టంగుటూరు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు బ్రిటిష్ తుఫాకులకు ఎదురొడ్డి గర్జించిన దైర్యశాలి వేలాదిమందిలో స్వాతంత్ర ఉద్యమ స్పూర్తి రేకిత్తించడమే కాక తన యావదాస్తి దారపోసి ప్రజల మనస్సులో నిలిచిపోయిన మహా మనిషి టంగుటూరు ప్రకాశం పంతులు అని కొనియాడారు. ఉమ్మడి మద్రాస్ నుండి విడిపోయిన తరువాత ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాద్యతలు స్వీకరించారని తెలిపారు.
ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## నేడు పుల్లనీళ్ళపల్లిలో వెంకయ్యస్వామి ఆరాధన



చేజర్ల ఆగష్టు 23 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని పుల్లనీళ్ళ పల్లి గ్రామంలో ఆదివారం వెంకయ్యస్వామి 27 వ ఆరాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్దాపకులు ఆత్మకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాద్యాక్షులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కున్నారు.ఈ సందర్బంగా వెంకయ్యస్వామి కార్యక్రమంలో ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు స్వామి వారికి అభిషేకం కార్యక్రమాలు జరుగును, ఉదయం 10 గంటల నుండి మద్యహ్నాం 12 .30 వరకు పూజా, ప్రసాద వినియోగాలు జరుగుతాయని అన్నారు. అలాగే సాయింత్రం 7.30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమాలు రాత్రి 8 గంటలకు గ్రామోత్సవం 9 గంటలకు పల్లకీసేవ జరుగుతుందని అన్నారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గోనాలని ఆయన కోరారుజ

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : సిడిపిఒ సునీలత



**ఆత్మకూరు, ఆగస్టు23ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని పాత జంగాలపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని శని వారం ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లా డుతూ గ్రామల్లోని ప్రజలు తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని రక్తహీనతను తగ్గించుకోవాలన్నారు. అదే విధంగా చిన్నారుల పెరుగుదలను ప్రతి నెల తెలుసుకోవాలన్నారు. అనంతరం గర్భవతులు, బాలింతలకు పాలు, గుడ్లు, బియ్యం, పప్పు ఆయిల్ , బాలసంజీవిని కిట్‌లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ డి.శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్త ఎం.లక్ష్మీనరసమ్మ, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, మహిళలు, కిశోర బాలికలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## నెల్లూరుపాళెం ఎస్టీకాలనీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద స్వచ్ఛ ఆంధ్ర



ఆత్మకూరు , ఆగస్టు23,ప్రభాతవార్త : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెలూ ్లరుపాళెం ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర పరిధిలో పరిసరా లను పరిశుభ్రంగా ఉంచాలని, అదే విధంగా గ్రామంలో కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తాగునీటిని కాచి చల్లార్చుకొని తాగాలన్నారు. చిన్నారులు ఆహారం తినే ముందు తిన్న తర్వాత చేతులు నీటితో శుభ్రం చేసుకునేలా చూడాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో చేతుల శుభ్రత కార్యక్రమాన్నినిర్వహించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ జి.కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్త ఎం.మస్తానమ్మ, చిన్నారులు, మహిళలు , హెల్పర్లు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్లు తొలగించడం దారుణం



**సీతారామపురం ఆగష్టు 23 ప్రభాతవార్త** నిరబాగ్యులైన వికలాంగుల పెన్షన్లను కూటమి ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమని వైఎస్ఆర్‌సిపి నెల్లూరు జిల్లా యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దు కృష్ణమరాజు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వికలాంగుల పెన్షన్‌ను పెంచినట్లే పెంచి లక్షల మంది వికలాంగుల పెన్షన్లను తొలగించడం అనేది చంద్రబాబునాయుడు మోస పూరితమైన వ్యక్తిత్త్వ నైజమని ఆయన దుయ్యబట్టారు. పూర్తిగా మంచానికే పరిమితమైన వికలాంగుల కుపెన్షన్లను తొలగిస్తున్నట్లు నోటీసులు పంపిచడం దారుణమని ఆయన ఖండించారు.శ్రీశక్తి అని మహిళలకు ఉచిత బస్సు ను పెట్టినట్టేపెట్టి వికలాంగుల పెన్షన్లను కత్తిరించి సంపద సృష్టించానని గొప్పలు చెప్పుకుంటు ఆపెన్షన్ డబ్బులను ఫ్రీ బస్సులకు ఉపయోగించి కుట్రపూరితమైన దోరణి కూటమి ప్రభుత్వం అవలంబించందని వికలాంగులందరికి వైఎస్ఆర్‌సిపి అండగా ఉంటుందని అన్నారు.అర్హులైన ప్రతి వికలాంగుడికి పెన్షన్‌ను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా నెల్లూరు రూరల్‌లో స్త్రీ శక్తి కార్యక్రమం



**నెల్లూరు రూరల్, ఆగష్టు 23, ప్రభాతవార్త** మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన స్త్రీ శక్తి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ స్త్రీ శక్తిఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రతి మహిళకు ఎంతో మేలుచేస్తుందని అభిప్రాయపడ్డారు. అధికా రం లోకి వచ్చిన ఏడాదిలోనే 90 శాతం హామీలను అమలు చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనత అని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ గర్వపడేలా నెల్లూరు రూరల్ అభివృద్ధి చేస్తాం. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కార్యాలయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది అని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసినా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతోందని తెలిపారు. అదే కార్యక్రమంలో మాజీ మేయర్ భాను శ్రీ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేస్తున్న కృషికి ఎల్లప్పుడూ మహిళల ఆశీస్సులు ఉండాలి అని పిలుపునిచ్చారు.

## కాకాణి గోవర్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన నల్లపరెడ్డి రజత్ రెడ్డి



**నెల్లూరురూరల్,ఆగస్టు 23, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులును ఎదుర్కొని జైలు నుంచి విడుదలైన మాజీ మంత్రి, వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి వారిని పరామర్శించారు. కోవూరు నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి, ఏపిఎల్‌డిఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి, కోవూరు మండల వైసీపీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, వైసీపీ నాయకులు దేవిరెడ్డి సాయి రెడ్డి, లీగల్ సెల్ ప్రతినిధులు చెంచు రెడ్డి, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ధర్మస్థల క్షేత్రానికి హత్యల అపఖ్యాతి అంటగట్టే కుట్రను భగ్నం చేసిన కర్ణాటక పోలీసులకు ధన్యవాదాలు : బీజేపీ నేత మిడతల రమేష్



నెల్లూరు అగ్రికల్చర్, ఆగస్టు 23, ప్రభాతవార్త 800 ఏళ్ల ధర్మస్థల క్షేత్ర ప్రతిష్ఠ మంట కలపాలని వామపక్ష అన్య మస్థుల కుట్రను కర్ణాటక పోలీసులు భగ్నం చేశారని భారతీయ జనతా పార్టీ మిడతల రమేషన ఒక ప్రకటనలో తెలిపారు. వరుస హ్యతలు జరిగినట్లు వందలాది శవాలను పాతిపెట్టినట్లు యూట్యూబర్ మహమ్మద్ సమీర్ కల్పిత కథకు వామపక్ష పార్టీల, ఇస్లామిక్ మాధ్యమాలు తమ పాత్రను పోషించాయని వివరించారు. వందల శవాలు పాతిపెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేసిన పర మతస్తుడు భీమను పోలీసులు అరెస్టు చేశారని వెల్లడించారు. మూ ట్యూబర్ తరపున కోర్టులను తప్పుదోవ పట్టించిన లాయర్ పరమతస్తుడు తమిళ క్రిస్టియన్ బాలన్ ఉద్దేశ పూర్వకంగా ఇదంతా చేశాడని వెల్లడించారు. విద్య, వైద్యం, నిత్య అన్నదానాలను నిరంతరం అందించే హిందూ సంస్థ ప్రతిష్టపై పెద్ద ఎత్తున కుట్ర జరిగిందన్నారు. ధర్మస్థల నిర్వహణ ట్రస్టీ బీజేపీ ఎంపీ అయినందున ధర్మస్థలకు అపఖ్యాతి తీసుకురావాలని పెద్ద ఎత్తున కుట్ర జరిగిందన్నారు. కర్ణాటక ప్రభుత్వం చేసిన సిట్ సమగ్ర విచారణ జరిపి కుట్రను చేధించి కుట్ర దారులను అరెస్టు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.

## కలువాయి ఉపాధ్యాయునికి ఇస్రో సర్టిఫికేటు



**కలువాయి ఆగష్టు 23 ప్రభాతవార్త** జాతీయ అంతరీక్ష దినోత్సవం సందర్బంగా ఇస్రో - మై గావ్ సంయుక్తంగా శనివారం నిర్వహించిన జాతీయ అంతరిక్ష దినోత్సవ క్విజ్ పోటీలలో పాల్గోన్నందుకు కలువాయికి చెందినగణిత ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్‌రెడ్డికి ఇస్రో సెకటరీ డాక్టర్ వి.నారాయణనన్ సర్టిఫికేటును అంతర్జాలం ద్వారా అందజేశారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతు ఈ క్విజ్ పోటీలలో ప్రతి ఒక్కరు పాల్గోనాలని తెలిపారు. చంద్రయాన్ -3 ప్రయోగం ద్వారా ఇస్రో ప్రజ్ఞానాన్ రోవర్ ను చంద్రను దక్షణ ధ్రువంపై దిగిన సందర్భాన్ని పురస్కరించుకొని 2024 నుండి ప్రతి సంవత్సరం ఆగష్టు 23 ని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.

## గెస్ట్ హౌస్ ల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి : ఆర్‌డిఒ పావని

**అనంతసాగరం, ఆగష్టు 23, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని లాడ్జీలు , గెస్ట్‌హౌస్‌ల అద్దె రూముల నిర్వాహకులు పలు జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని , డియస్పీ కె.వేణు గోపాల్ లు పేర్కొన్నారు. శనివారం స్థానిక కామాక్షి కళ్యాణమండపంలో లాడ్జిలు, అద్దె రూముల నిర్వాహకులు, మానసిక రోగుల సంరక్షకులు, కేర్ టేకర్స్‌తో అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహజంచారువ. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్‌పేట దర్గా వద్ద కొందరు అసాంఘిక శక్తులు తలదాచుకునేందుకు భక్తుల రూపంలో వస్తుంటారని అలాంటి వారి పట్ల స్థానికులు లాడ్జి నిర్వాహకులు కేర్ టేకర్స్, ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అద్దె రూములకు ఎవరు వచ్చినా వారి నుండి పూర్తి వివరాలు సేకరించి రూములు అద్దెకు ఇవ్వాలని వారి పట్ల ఎలాంటి అనుమానం వ్యక్తమైనా స్థానిక పోలీసులకు తక్షణమే సమాచారం అందించాలన్నారు. ఈసందర్భంగా స్థానికులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. వాటన్నింటిని నోట్‌చేసుకున్న సంగం సిఐ కె.వేమారెడ్డి పోలీస్ శాఖ తరపున దర్గాకు ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. స్థానికులు, లాడ్జిల నిర్వాహకులు కూడా అధికారులకు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ కె.అనిల్‌కుమార్, ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి, , ఎస్‌ఐ ఎ.సైదులు, సర్పంచ్ షేక్ జిలానీబాషా, దర్గా అకౌంటెంట్ ఖాజా హుస్సేన్, లాడ్జీల ఓనర్లు, మేనేజర్లు, సిబ్బంది కేర్ టేకర్స్,స్థానికులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి మహిళపై దౌర్జన్యం



**వింజమూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త** వింజమూరు బంగ్లా సెంటర్లోని షేక్ హాబీ మున్నిషా ఉంటున్న ఇంటిపై శుక్రవారం అర్ధరాత్రి నజీర్, గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఇంటిపై దాడి చేసి ఇంట్లో వస్తువులను చెల్లాచదురు చేసి బయటపడేసి తనపై దాడికి దిగారని హాబీ మున్నిసా శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వీర ప్రతాప్ తెలిపిన వివరాల మేరకు హాబీ మున్నిసా బంగ్లా సెంటర్లో తన తల్లి నివాసం పక్కనే ఉన్న ఇంట్లో నివసిస్తుంది. శుక్రవారం అర్ధరాత్రి హాబీ మునిసా భర్త ఖాదర్ భాషా ప్రోద్భలంతో నజీర్ మరో 20 మంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి దౌర్జన్యం చేశారని హాబీ మున్నిషా పేర్కొన్నారు. అర్ధరాత్రి పెద్ద సంఖ్యలో ఇంటి లోపలికి జనాలు రావడంతో పోలీసుల డయల్ చేయడంతో స్థానిక పోలీసులు వచ్చినప్పటికి దౌర్జన్యం చేసేందుకు వచ్చిన వారు ఏ మాత్రం భయపడకుండా దాడికి దిగారని ఆమె పేర్కొన్నారు. రాత్రి జరిగిన సంఘటన శనివారం ఫిర్యాదు చేశానన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నాన న్నారు. అలాగే హాబీమున్నిసా నివాసం ఉంటున్న ఇంటిని తన భర్త ఖాదర్ భాషా వేరొకరికి విక్రయించారని, కొనుగోలు చేసిన వారే రాత్రి వచ్చినట్లు ప్రాధమిక విచారణలో తేలిందన్నారు. పూర్తి స్థాయిలో విచారిస్తామన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**వింజమూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త** పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని వింజమూరు సర్పంచ్ నల్లగొండ సృజన పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర వర్షాకాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా వివేకానంద స్కూల్ సెంటర్లో మురుగు కాలువలు పేరుకుపోయిన చెత్తాచెదారంను తలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సృజన కార్యదర్శి రామారావు మాటా ్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా పంచాయతీ పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరిచి మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపడు తున్నామన్నారు. అంతే కాకుండా పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛ వింజమూరుగా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల డైరక్టర్ మద్దూరి గోపాల్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరు కన్యకా పరమేశ్వరి ఆలయంలో చండీ హోమం



**అల్లూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:** అల్లూరులో వెలిసియున్న కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శ్రావణమాసం లో ప్రత్యేక పూజలు అభిషేకాలు. నెలరోజులపాటు కుంకుమార్చన. శ్రావణ మాసం చివరి రోజున శాస్త్రోహంగా ఆలయ సాంప్రదాయాలను పాటిస్తూ చండీ హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ చండీ హోమం కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మెగాస్టార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




**కావలి, ఆగస్ట్ 23, ప్రభాత వార్త:** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలోని సెల్ఫీ పాయింట్ వద్ద చిరంజీవి అభిమాన సంఘం ఆద్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు.మెగాస్టార్ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగుమాటి ప్రారంభించి చిరంజీవి అభిమానులకు తదితరులకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు,మెగాస్టార్ గొప్పతనం గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారీగా మెగాస్టార్ అభిమానులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎం.జె.మాణిక్యరావు శతజయంతి ఉత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమం



**కావలి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో అధ్యాపక ఉద్యమ నేత అయి న ఎం.జె.మాణిక్యరావు శతజయంతి ఉత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం కళాశాలలోని శంకరన్ సమావేశ మందిరము నందు ప్రారంభమైంది. ఈ ఉత్సవాలను జవహర్ భారతి అధ్యాపక సంఘం మరియు ఎంజీఎం మెమోరియల్ కమిటీ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యాపక సంఘం అధ్యక్షులు అయిన డాక్టర్ పి. ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి. సుధాకర్ రెడ్డి గారు మాట్లాడారు ఎయిడెడ్ అధ్యాపకులకు వేతనాలు సాధించడంలో, పెన్షన్ సౌకర్యం పొందుటలో, జీతాలు వారి వారి అకౌంట్లకు నేరుగా జమ అయ్యే సదుపాయం మాణిక్యరావు గారి కృషి ఎంతో ఉంది అని తెలిపారు. ఎం.జె.ఎం మెమోరియల్ కమిటీ సెక్రటరీ మరియు గుంటూరు ఏ.సీ. కళాశాల ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ ఎం. మోజెస్ మాట్లాడుతూ ఎయిడెడ్ వ్యవస్థ బలోపేతానికి, వైభవానికి మాణిక్యరావు గారి ఆవిరళ కృషి, సేవానిరతే కారణమని తెలిపారు. కళాశాల విశ్రాంత అధ్యాపకులు వి. చెంచయ్య ప్రసంగిస్తూ మాణిక్యరావు జీవితమంతా అధ్యాపకుల శ్రేయస్సు కోసమే వెచ్చించడం జరిగిందని తెలియజేశారు. ఎం జె ఎం మెమోరియల్ కమిటీ జాయింట్ సెక్రెటరీ మరియు మాణిక్యరావు రావు కుమారుడైన విజయ్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో పదిమంది ఎదుగుదలకు ఎప్పుడు తోడ్పడుతూ ఉండమని తన తండ్రి తెలియజేసే వారని దానిని అనుసరిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయబడింది.

## గ్రంథాలయంలో ఆంధ్రకేసరికి ఘన నివాళులు



**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త :** కోవూరులో ఉన్న పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమర యోధులు టంగుటూరి ప్రకాశం జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు కె. భారతి, తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘన నివాళులు



కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఎంపీడీవో శ్రీహరిరెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, కార్యాలయ పర్య వేక్షకులు ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ రాధ, టైపిస్ట్ సురేష్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త** :తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అన్ని ప్రభుత్వ కారానయలయాల్లో సంబంధిత అధికారులు ప్రతి నెలా మూడవ శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించారు. అటువంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలని ఈ సందర్భంగా తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సతీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ , గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పంచాయితీలో పరిశుభ్రతకు ప్రజల సహకారం తప్పనిసరి:




**రాపూరు, ఆగష్టు23ప్రభాతవార్త** పంచాయితీలో పరిశుభ్రతకు గ్రామ ప్రజల సహకారం తప్పని సరిగా వుండాలని రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవాని తెలిపారు. శనివారం రాపూరులోని కొత్త హరిజనవాడలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కొత్త హరిజనవాడలో పేరు కుపోయివున్న డ్రైనేజిలను సిబ్బంది ద్వారా శుభ్రపరిపించారు. అనంతరం ఆమె పంచాయితీలో పరిశుభ్రతపై స్థానికంగా వుండే ప్రజలతో సమావేశమై వారికి పంచాయితీ పరిశుభ్రతపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యలయం పరిపాలనాధికారి దశరథరామి రెడ్డి, పంచాయితీ కార్యదర్శి కవిత,7వ వార్డు సభ్యురాలు ఆరీఫా తదితరులున్నారు.

## హింధీ పండిట్‌లో డిఎస్సీ జిల్లా టాపర్‌గా సయ్యద్ షబనాజ్



**రాపూరు, ఆగష్టు23ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతకంగా ఉపాధ్యాయుల నియామకం కోసం చేపట్టిన మోగా డిఎస్సీ 2025లో ఎస్ఎ హిందీ పండిట్ విభాగంలో నెల్లూరు జిల్లా లో 84.65 మార్కులతో రాపూరు పంచాయితీ పరిధిలోని మసీదుపేట గ్రామానికి చెందిన సయ్యద్ సిరాజ్ అహ్మద్, సయ్యద్ సర్తాజ్‌ల కుమార్తె సయ్యద్ షబనాజ్ ప్రథమ స్థానం సాధించింది. రాపూరుకు చెందిన షబనాజ్ జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ నియామకంలో ప్రథమ స్థానం సాదించడం పట్ల రాపూరు మండలానికి చెందిన పలువరు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి మండలానికి మంచి పేరు తీసుకోని వచ్చినట్లు పలువురు పేర్కొన్నారు.కాగా షబనాజ్ తండ్రి ఒక చిరు వ్యాపారి కాగా తల్లి సర్తాజ్ దక్కిలి మండలం పలుగోడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎ ఇంగ్లీషు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి



రాపూరు, ఆగష్టు23ప్రబాతవార్త ఆంధ్రరాష్ట ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి యంపీడీఓ మారెళ్ల భవాని, ఇతర కార్యలయం సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టంగుటూరు ప్రకాశం పంతులు ఆంధ్రకేసరిగా పిలవబడేవారాని ఆయన ఆంధ్ర రాష్టనికి ముఖ్యమంత్రిగా పనిచేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యలయం పరిపాలనాధికారి దశరధరామి రెడ్డి, సినియర్ సహాయకుడు పి.చంద్రశేఖర్, టిడిపి ఎస్‌సీసెల్ రాష్ట నాయకులు పచ్చిగళ్ళ రత్నం, పంచాయితీ కార్యదర్శులు కవిత, పావనీ, సిబ్బంది కరుణాకర్, 7వ వార్డు సభ్యురాలు ఆరీఫా తదితరులున్నారు.

## గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పని సరి



**రాపూరు, ఆగష్టు23ప్రభాతవార్త** వినాయక చవితి ఉత్సవాలకు పోలిసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ ఎన్.సత్యనారాయణ తెలిపారు. శనివారం రాపూరు పోలీస్ స్టేషన్‌లో ఆయన ఎస్ఐ యం. వెంకట రాజేష్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలకు సంబందించి గణేష్ ఉత్సవ్ 2025 అనే యాప్‌లో ఆన్‌లైన్‌లో అనుమతులు పోందాలన్నారు. గణేస్ ఉత్సవ నిర్వాహకులు గణేష్ మండపం ఏర్పాటు ఎక్కడ చేస్తున్నారు. నిర్వాహకులు ఎవరు అనే విషయాలను పోలీస్ స్టేషన్‌లో తెలపాలన్నారు. గణేష్ విగ్రహ మండపంలో 24 గంటలు ఇద్దరు నిర్వాహకులు వుండాలన్నారు. అలాగే విద్యుత్ షార్ట్ షర్క్యూట్ జరగుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గణేష్ ఉత్సవాలలో డిజేలకు, పాటకచ్చేరిలకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. గణేష్ నిమజ్జనం రోజు ఉత్సవంలో ఎటువంటి తగాదాలు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉత్సవాలు నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. అలా కాకుండా పోలీసు నిబందనలు ఉల్లంఘించి నట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి

### టిడిపి సీనియర్ నాయకులు రాగాల శివకృష్ణ




**ముత్తుకూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త** ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని టిడిపి సీనియర్ నాయకులు రాగాల శివకృష్ణ కోరారు. ప్రతినెల మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సహకారంతో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం కృష్ణపట్నం పంచాయితీలో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్ర ్మం జరిగింది. తొలుత మురికి కాలు వలో పూడికతీతను పనులను చేసారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు రాగాల శివకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నెలలో వర్షాకాలం ఆరోగ్య పరిరక్షణ అనే ముఖ్యాంశాన్ని తీసుకొని కార్యక్రమాలు చేయాలని ఆదేశించిందన్నారు. మన ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది, అనేక వ్యాధులకు కారణం అవుతాయని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. వర్షాకాలంలో కలరా, డయేరియా, జలుబు, దగ్గు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులు ఎక్కువగా వస్తాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రావుల వెంకటేశ్వర్లు, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు




**నెల్లూరు సిటీ, ఆగస్టు 23, ప్రభాతవార్త** మెప్మా కార్యాలయంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను మెప్మా పిడి లీలా రాణి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా మెప్మా పి.డి లీలారాణి ఆయన చేసిన కృషి గురించి వివరించారు. పంతులును ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ రోజు అయన జయంతి జరుపుకోవటం గర్వకారణమన్నారు ఈ కార్యక్రమంలో ఐబీ అంకయ్య, ఏ ఓ సుధాకర్, యల్ఎ సుధాకర్, యస్ యస్ కాంత్తయ్య, హర్షిత, మెప్మా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దగదర్తి మండలంలో 30యాక్ట్ అమలు
## వైసీపీ నేతలకు పోలీసు నోటీసులు

**దగదర్తి, ఆగష్టు 23, ప్రభాతవార్త** దగదర్తి మండలంలో 30యాక్ట్ అమల్లో ఉందని అందుచేత ర్యాలీలు, ధర్నాలు నిర్వహించకూడదంటూ వైఎస్సార్‌సీపీ నేతలకు పోలీసులు నోటీసులు అందజేశారు. మండల కన్వీనర్ మాలినేని మహేష్‌నాయుడు మండల ఉపాధ్యక్షులు తాళ్లూరు శేఖర్ నాయుడు, సీహెచ్ వెంకటేశ్వర్లు, తడకలూరు సర్పంచ్ గిరి నాయుడు, వీరికి నోటీసులు అందజేశారు. ఇటీవల కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి సోషల్ మీడియా వ్యక్తులపై అక్రమ కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో అక్రమ కేసులు పెట్టినందుకు గాను నిరసనగా వైఎస్సార్‌సీపీ నేతలు శాంతియుత ర్యాలీనిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో దళిత మండలంలో నిరసన ర్యాలీ నిర్వహించకుండా దగదర్తి మండలంలో గొడవలు జరగకుండా ఉండేందుకు గాను స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలకు పోలీసులు ముందస్తుగా నోటీసులు అందజేశారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి



**దగదర్తి, ఆగష్టు 23, ప్రభాతవార్త** దగదర్తి మండలం దగదర్తి గ్రామ ఎస్టీ కులానికి సంబంధించిన రాచగిరి మనోహర్ పాముకాటుతో మరణించడం జరిగింది. మనోహర్ బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు.. తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో ఫారెస్ట్‌కి శికారుకు అనిపోయిన మనోహర్ విషపూరిత పాము కరవడంతో గమనించిన మనోహర్ దాన్ని చంపాడని, అయితే వెంటనే చికిత్స చేయించుకోకుండా అదేం చేస్తుందిలే అని నిర్లక్ష్యం చేశాడని పాము కరిచిన వెంటనే వైద్యశాలకు పోయి చికిత్స చేయించుకుని ఉంటే బ్రతికి ఉండేవాడని సమయం గడవడంతో మరణించాడని చెబుతున్నారు. మనోహర్‌కి వివాహమై చిన్నబిడ్డ ఉంది. నిరుపేద కుటుంబమని, వారు పని చేసుకుంటే గాని జీవనం గడవదు, ఇది గమనించి ప్రభుత్వం ఆదుకోవాలని బంధువులు కోరుతున్నారు.

## ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుక



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 23, ప్రభాతవార్త** ఆంధ్రకేసరి, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు అందరికి ఆదర్శప్రాయుడని నెల్లూరు ఆర్డీఓ ఎన్ఎస్ అనూష పేర్కొన్నారు. నెల్లూరులోని ఆర్డీఓ కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి ఆర్డీఓ అనూష పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనూష మాట్లాడుతూ 1940-50 దశకంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తులో ప్రకాశం పంతులు ఒకరని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో మద్రాస్ సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా పోరాటం సాగించి, బ్రిటీషన పాలకుల తుపాకీ గుండెకెదురుగా గుండె నిలిపి, ఆంధ్ర కేసరి బిరుదు పొందిన గొప్ప వ్యక్తి అని వెల్లడించారు. ఆయన పోరాట పటిమ అందరికి ఆదర్శప్రాయమని, ప్రకాశం పంతులు మన తెలుగువారు కావడం మన గర్వకారణం అన్నారు. నెల్లూరు రూరల్ తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ జమీర్, ఆర్డీఓ కార్యాలయ ఏవో నిర్మలానంద బాబా, సిబ్బంది పాల్గొన్నారు.

## మరో ఐదు రోజులు ఎల్ సి గేట్ మూత పొడిగింపు

**బిట్రగుంట ఆగస్టు 23 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బోగోలు ఎల్ సి గేటు 144 లెవెల్ క్రాసింగ్ వద్ద మరమ్మత్తులు దృష్ట్యా ఈ నెల 19 వ తేది నుండి 24 వ తేది వరకు 144 వ నెంబర్ గేటు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించడం తెలిసిందే. అయితే మరమ్మత్తులు పూర్తి అయ్యేసరికి ఆలస్యం అవుతుండటంతో 144 వ నెంబర్ గేటు మూతను ఈ నెల 29 వ తేది వరకు పొడిగిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఏఐ సైబర్ సెక్యూరిటీ పై ప్రత్యేక సదస్సు



**బిట్రగుంట ఆగస్టు 23 ప్రభాతవార్త:** బోగోలు మం డలం కడనూత ల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 22, 23 తేదీల్లో ఆధునిక రక్షణ సాంకేతికాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ రెడినెస్" అంశాలపై రెండు రోజుల నిపుణుల ఉపన్యా సాలు జరిగాయి. ఈ సదస్సులకు సీనియర్ నావల్ వెటరన్ మరియు చీఫ్ స్ట్రాటజిక్ డిఫెన్స్ అడ్వైజర్ కమాండర్ వై.వి.వి. ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. మొదటి రోజు ఆయన రక్షణ సాంకేతికాలు దేశ నిర్మాణంలో ఇంజనీరింగ్ పాత్రపై విద్యార్థులను ప్రేరేపించారు. రెండవ రోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీపై ఉపన్యాసాలతో పాటు, అధ్యాపకులకు ఇండస్ట్రీ 4.0 పై సూచనలు అందించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, ప్రశ్నలతో కూడిన చర్చలతో చురుకుగా సాగింది. రక్షణ సాంకేతికాలను విద్యతో అనుసంధానించి వివరించిన కమాండర్ ప్రసాద్ ఆలోచనలు అందరికీ ప్రేరణాత్మకంగా నిలిచాయి. డైరెక్టర్ డా. కె. రాజా రెడ్డి, ప్రిన్సిపాల్ డా. పి.వి.ఎన్. రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఆర్.వి. రమణా రెడ్డి , అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కమాండర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించడమే ప్రథమ కర్తవ్యం





**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్ ను అందించడమే ట్రాన్స్‌కో శాఖ ప్రధాన కర్తవ్యమని ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ టెక్నికల్ డైరెక్టర్ కె. గురవయ్య అన్నారు. కోవూరులోని సబ్‌స్టేషన్‌ను శనివారం ఆయన పరిశీలన చేశారు. అనంతరం ట్రాన్స్‌కో ఈఈ , డీఈ, ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఐవీఆర్ఎస్ ప్రజాప్రాయ సేకరణలో ఆరోపణలు వస్తే దానిపై చర్యలు తప్పక ఉంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్క అధికారి తమకు కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రస్తుతం 61.6 శాతం మాత్రమే నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని, మిగిలిన 38.4 శాతం ఎందుకు జరగలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అధికారులు తమ పనితీరును మార్చుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించి ఇటు ప్రభుత్వానికి, అటు విద్యుత్ సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి సెక్షన్ ఆఫీస్, వీఆర్వో కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు నిర్దేశించిన సమయానికి కార్యాలయానికి రావాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఇస్తున్న 50 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయాలు రాకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని , ఎక్కడైనా లో ఓల్టేజీ సమస్య ఉంటే వెంటనే దానిని గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. సంస్థకు రావాల్సిన రెవెన్యూ బకాయిలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వినియోగదారులకు డిజిటల్ పేమెంట్లపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అధికారులు, సిబ్బంది ఎప్పుడూ హెడ్ క్వార్టర్‌లోనే అందుబాటులో ఉండాలన్నారు. సెప్టెంబర్ 30వ తేది లోగా ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న డీఈలు, ఏఈలు సిబ్బంది తప్పనిసరిగా సోలార్ సిస్టమ్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. టాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. రమేష్ చౌదరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మధుసూదన్‌రెడ్డి, సతీష్, సురేంద్ర, వెంకటేశ్వర్లు, డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్లు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. అంతకుముందు ఆయన సబ్‌స్టేషన్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఆంధ్రకేసరికి ఘన నివాళులు



**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమర యోధులు టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను మననం చేసుకున్నారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సతీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ , గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## 2కే25 అవార్డులో సత్తాచాటిన గీతాంజలి విద్యార్థులు




**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం మెకానికల్ విద్యార్థులు హైదరాబాద్ ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ 2కే25 సాంకేతిక పోటీల్లో తమ సత్తా చాటి అవార్డులు సాధించారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు బి. నరేంద్ర, ఎం. కామేశ్వర్, ఎం. ప్రణవ్‌లు తమ సృజనాత్మక ఆలోచనలతో ఈ పోటీల్లో నాల్గవ స్థానంలో నిలిచి 10 వేలు రూపాయలు నగదు బహుమతిని పొంది తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రావణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఏఐఎంఎల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సీహెచ్ హర్షిత 7వ స్థానంలో నిలిచి తన ప్రతిభ చాటిందన్నారు. హైదరాబాద్ టీ హబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, బహుళ జాతి కంపెనీల సీఈవోల చేతుల మీదుగా తమ విద్యార్థులు బహుమతులు, అవార్డులు స్వీకరించి తమ కళాశాల గౌరవ ప్రతిష్టలను మరింత ఇనుమడింజేశారని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ స్వరూప తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రావ్య, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ నాగేంద్రకుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు విజేతలను అభినందించారు.

## కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ పంచాయతీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఈసీసీఈ డేని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఉమా మాట్లాడుతూ తమ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రతి చిన్నారికి బలవర్ధకమైన పౌష్టికాహారం అందిస్తున్నామని మంచి వాతావరణంలో వారికి విద్యాబోధన సాగుతుందని ఇటువంటి అవకాశాలు ఉన్న కేంద్రాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులను, బాలింతలను పలిచి పరిసరాల పరిశుభ్రత కొరకు కృషి చేస్తామని , స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు సహకరిస్తామని వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త లలిత, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఈసీసీఈ డే




**కోవూరు , ఆగస్టు 23 ప్రభాత వార్త** : కోవూరు మండలం ఇనమడుగు సెక్టార్ పరిధిలో ఉన్న అట్ల కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నాల్గవ శనివారం ఈసీసీఈ డేని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అవసరమైన బొమ్మలు, ఆట వస్తువులు ఉన్నాయని, వీటి ద్వారా వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన సాగుతుందన్నారు. తల్లులు కూడా అప్పుడప్పుడు కేంద్రాలకు వచ్చి తమ చిన్నారులు చూపిస్తున్న ప్రతిభా పాటవాలను గమనించాలన్నారు. అనంతరం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రపై కేంద్రం పరిధిలో ఉన్న తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రాఘవాచార్యులు, రుత్వికులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేకం సహస్ర నామార్చన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో వైభవంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరు ధనుంజయరెడ్డి, పొబ్బారెడ్డి మల్లికార్జునరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్తలు దండి సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అందరికి అవగాహన కల్పించండి

**- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించండి - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వి.సుజాత**



**నెల్లూరు, ఆగష్టు 23, ప్రభాత వార్త-వైద్యం** పరిసరాల పరిశుభ్రత పట్ల చైతన్యం చేస్తూ, ప్రస్తుత వర్షాకాల సీజన్లో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురి కాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని, వీటిపై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ వి.సుజాత పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, అనంతరం కార్యాలయ ఆవరణలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించిన చెట్లకు పాదులు చేసి నీరు పట్టారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రజలను భాగస్వాములను చేయాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ డాక్టర్ రమేష్, ఎన్టీఆర్ వైద్య సేవ డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.సుధీర్ కుమార్, డీఎంఓ హుస్సేనమ్మ, డెమో కే.కనకరత్నం, న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ సురేంద్ర, డీయస్ ఓ డాక్టర్ భాస్కర్, హెచ్‌డబ్ల్యూసీ వైద్యాధికారి డాక్టర్ బ్రహ్మేశ్వర్ నాయుడు, ఏవో నిశాంత్‌రెడ్డి, సర్వీస్ ఇంజనీర్ బాలాజీ, ఫార్మసీ అధికారి రాధా, డిప్యూటీ హెచ్‌ఈఓ ఏ.వెంకటేశు, ఏఎంఓ వి.నాగార్జున, ఆఫీసు సూపరింటెండెంట్లు వెంకటేశ్వరరావు, విజయ కుమారి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించండి

**- పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వండి : డీఎం అండ్‌హెచ్ఓ వి.సుజాత**



**నెల్లూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త -వైద్యం** వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు ధరిచేరవని ఈ విషయాలపై అవగాహన కలిగి ఉండాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత విద్యార్థులకు సూచించారు. ప్రతి నెలలో నాలుగవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వి.సుజాత ఆధ్వర్యంలో నెల్లూరు సంతపేటలో ఉన్న ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో(గుంట బడి) విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రతపై అవగామన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హ్యాండ్ వాష్‌లో ఖచ్చితంగా ఆరు సూత్రాలు పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. అనంతరం జిల్లా మలేరియా అధికారిణి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ఖచ్చితంగా పాటిస్తూ మంచి ఆరోగ్యవంతులుగా ఎదగాలని ఇంటి పరిసరాలలో అనవసరపు నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రత పాటించి దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందాలని తెలియజేశారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ వారు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు స్వచ్ఛమైన ఆర్వో మినరల్ వాటర్ అందజేసి నీటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించాలని, మాన్ సూన్ హైజిన్ గురించి తెలియజేశారు. ఈక ఆర్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం దయాకర్, సహాయ మలేరియా, ఆఫీసర్ వి.నాగార్జునరావు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది మలేరియా విభాగపు సిబ్బంది, కోటమిట్ట వైద్యాధికారి ఎండీ జువైద్, సిద్ధిఖీ, సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ సప్లై చెక్ పోస్ట్ నిర్వహణకు సమీక్ష



**కావలి,ఆగస్ట్ 23, ప్రభాత వార్త:** కావలి ముసునూరు టోల్ ప్లాజా వద్ద సివిల్ సప్లై కు సంబంధించిన చెక్ పోస్ట్ నిర్వహణకు డివిజనల్ స్థాయి అధికారులతో శనివారం కావలి ఆర్డీవో కార్యాలయం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తిక్ కావలి ఆర్డీవో సన్ని వంశీకృష్ణతో కలిసి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రెవిన్యూ, సివిల్ సప్లై,పోలీసు, ట్రాన్స్పోర్ట్ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది ముసునూరు టోల్ ప్లాజా వద్ద సివిల్ సప్లై కు సంబంధించిన చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఈ సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష నందు అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ చెక్ పోస్ట్ ను త్వరలో నిర్వహిస్తున్నట్లు వినికిడి ఈ కార్యక్రమంలో కావలి తాసిల్దార్ శ్రావణ్ కుమార్ మరియు సంబంధిత డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

## జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో
## స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము



**కావలి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతీ నెల శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర (థీమ్: మాన్ సూన్ హైజిన్) కార్యక్రమంలో భాగంగా శనివారం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులందరూ కలిసి పరిసరాలు పరిశుభ్రం చేసి మురుగు నీరు నిల్వ ఉండడం వలన వచ్చే వ్యాధులను అరికట్టడానికి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. మాన్ సూన్ హైజీన్ కు సంబంధించిన నినాదాలు పలుకుతూ కళాశాల ఆవరణలో సమావేశమై స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ వానాకాలంలో వచ్చే వ్యాధులను అరికట్టడానికి అందరూ శుభ్రంగా హ్యాండ్ వాష్ చేసుకోవాలని వివరించారు. తదుపరి విద్యార్థిని విద్యార్థులందరూ కలిసి హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని చేపట్టారు. స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి.నాగేశ్వర రావు, ఆయుబ్ అహ్మద్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని విద్యా ర్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, జవహర్ భారతి డిగ్రీ కళా శాల కరస్పాండెంట్ వి. సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించినందుకు అభినందించారు.

## ఖైదీలు మంచి ప్రవర్తనతో నడుచుకోవాలి



**కావలి,23 ఆగస్టు ప్రభాత వార్త:** కావలి సబ్ జైలు నందు శనివారం కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు నందు ముఖ్య అతిథులుగా కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్,స్పెషల్ మెజిస్ట్రేట్ వై.పరుసురాంలు పాల్గొని మాట్లాడారు ఖైదీలు మంచి ప్రవర్తనతో నడుచుకొని సమాజం లో గౌరవం గా జీవించాలని ఖైదీ లకు తెలిపారు.జైల్లో అందించనున్న ఆహార పదార్థాలను సౌకర్యాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్,జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య,లోక్ అదాలత్ సిబ్బంది,జైలు సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు

## శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం
### అధ్యక్షులు గునుపూటి శ్రీనివాసులు మృతి



**బుచ్చి ఆగష్టు 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు గునుపూటి శ్రీనివాసులు (63) మృతి చెందారు. ఆయన కు దేవస్థానం గౌర వాధ్యక్షులు ఇన్నమూరి క్రిష్ణయ్య, గౌరవాధ్యక్షులు ఇన్నమూరి నర సింహారావు, దేవస్థానం సభ్యులు ఆలయం వద్ద నుండి మేళతాళా లతో పూలమాలలు తీసుకొని వచ్చి వాసవీ నగర్‌లోని ఆయన ఇంటి వద్ద శ్రీనివాసులు పార్థివ దే హంపై ఉంచి నివాళులర్పించారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌లోని ఆర్యవైశ్యులు, ఆయన మిత్రులు పెద్ద ఎత్తున ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఆంధ్రకేసరి అందరికీ ఆదర్శప్రాయుడు



**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త :** ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జీవితం యువతకు ఆదర్శప్రాయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శనివారం స్వాతంత్ర్య సమర యోధులు , మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు జ యంతి సందర్భంగా వీపీఆర్ నివాసంలో ఆ మహ నీయుని చిత్రప టానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్ర జా సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రకాశం పంతులు నిస్వార్థ జీవితం భావిత రాలకు ఆదర్శప్రాయమన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్య మం త్రిగా ఆయన విశేష సేవలు అందించారన్నారు. తిరుపతిలోని శ్రీ వెంక టేశ్వర విశ్వవిద్యాలయానికి పునాదులు వేసిన మహనీయుడు ఆయనే అన్నారు. కృష్ణానదిపై నిర్మించిన బ్యారేజీని పునఃనిర్మాణం చేసి రైతుల ను ఆదుకున్న మహనీయుడు ఆయనే అన్నారు.

## నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మంజూరైన వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని జిల్లా పరిషత్ సీఈవో మోహన్‌రావు అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో నిర్మాణం చేస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను శనివారం ఆ యన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణాలు నాణ్యతగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని చెత్తపై ప్రజల కు మరింత అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు తగు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన ఇనమడుగు గ్రామంలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించి పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు పలు సూచనలు చేశారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు,ఉన్నారు.

## పీజీఆర్ఎస్ పిటీషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులు పీజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం, తల్లికి వందనం సంబం ధించి అర్హత కలిగి ఉండి వారి వారి ఖాతాల్లో నిధులు జమ కాకపోతే అటువంటి వారి వివరాలను సేకరించి అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రతి వీఆర్వో వారికి కేటాయించిన విధులు , బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వీఆర్వోల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో రీ సర్వే తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సతీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్వోలు ఉన్నారు.

## సజావుగా కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ



**నెల్లూరు క్రైం, ఆగష్టు 23, ప్రభా తవార్త:** స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఉద్యో గానికి జరిగిన వివిధ పరీక్షల యందు ఉత్తీర్ణత పొంది ఉద్యోగాన్ని సా ధించిన అభ్యర్థులందరికీ శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్ ఆధ్వర్యంలో అడిషనల్ యస్.పి (అడ్మిన్) సిహెచ్.సౌజన్య సమక్షంలో, డిపిఓ సిబ్బందితో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. కానిస్టేబుల్ పదవికి ఎంపికైన అభ్యర్థులు భవిష్యత్తులో క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజా సేవ చేయాలని యస్.పి. సూ చించారు. జిల్లాలో మొత్తం 243 మంది అభ్యర్థులు వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరవ్వాల్సి ఉండగా 235 మంది అభ్యర్థులు ఈరోజు హాజరయ్యారు. 8 మంది అభ్యర్థులు ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కాలేదు. సివిల్ 142 మందికి గానూ 137, ఏపిఎస్‌పి 101 మందికి గానూ 98 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. వెరిఫికేషన్ ప్రక్రియ కోసం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు మొత్తం 5 కౌంటర్లుఏర్పాటు చేశారు.అభ్యర్థుల విద్యార్హతలు, క్రీడా సర్టిఫికేట్లు, కేటగిరికి సంబంధించిన ధ్రువపత్రాలు సహా అన్ని అవసరమైన పత్రాలను సక్రమంగా పరిశీలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్ ఉద్యోగ జీవితానికి ఈ ధ్రువ పత్రాల పరిశీలన అత్యంత ముఖ్యమని, పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగు తున్నదని అన్నారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు,టాయిలెట్ వంటి కనీస సదు పాయాలను ఏర్పా టు చేశారు. ఏఓ చంద్రమౌళి, సూపరింటెండెంట్ సురేష్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## వీబీఆర్‌కు వినాయక చవితి ఉట్టి మహోత్సవ ఆహ్వానం



**నెల్లూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త –వైద్యం** ఈనెల 27న వినాయక చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని మైపాడు గేట్ సెంటర్ మూడు, ఐదు డివిజన్లకు చెందిన మిత్రమండలి, గణేష్ ఉత్సవ కమిటీ, ఏబీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలకు హాజరు కావాలని నారా యణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డికి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందించారు. శనివారం స్థానిక హరి నాథపురంలోని నారాయణ కళాశాలలో కమిటీ సభ్యులు వేమిరెడ్డిని కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.పూజా కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఐదవ డివిజన్ అధ్యక్షుడు లెక్కల వెంకరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ఎస్‌కే కరిముల్లా, గౌతమ్, కళ్యాణ్ మూడో డివిజన్ నాయకులు అశోక్ చౌదరి మదన్, సునీల్, చిన్న, శ్రీను, సాయి, శ్రీధర్, బీజేపీ, జనసేన టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## భక్తులకు చైర్మన్ అన్ని విధాల సేవలకు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే



**విడవలూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మండలంలోని పార్లపల్లి గ్రామంలో వెలసియున్న అల గనాథ స్వామి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చైర్మన్ బాధ్యతలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవాలయం సంబంధించి భక్తులకు ఎలాంటి అవంతిక సంఘటనలు జరగకుండా చూడాల్సి న బాధ్యత పలక మన సభ్యులకు ఎంతైనా ఉందని ఆమె తెలియజేశారు. అదేవిధంగా ప్రజలలో ఆధ్యాత్మికంగా చైతన్యం ఆమె వెల్లడించారు. అంతకుముందు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్ర సాదాలు స్వీకరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన సుదీప్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం సం బంధించి ఎలాంటి అవంతిక సంఘటన లేకుండా, నాకు ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారని ఎమ్మె ల్యే సమక్షంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, దువ్వూరు కమ లాకర్ రెడ్డి, వంశీకృష్ణ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, జడ్పిటిసి సభ్యులు లక్ష్మయ్య, చెముకుల శ్రీనివాసులు, పురేందర్ రెడ్డి, అయ్యప్ప, ప్రవీణ్ కుమార్ రెడ్డి, దూది విజయ రాఘవన్, ఎంపిటిసి సభ్యురాలు చలంచర్ల కామేశ్వరమ్మ, సర్పంచ్ రావిళ్ళ మల్లికార్జున్, అర్చకులు కృష్ణ చైతన్య, ఆలయ నిర్వాహకులు మోహన్ కుమార్, మండల అధ్యక్షులు ఏటూరు హరి రెడ్డి పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అపస్మా పాఠశాలలకు ఈఎస్ఐ పై అవగాహన సదస్సు




**నెల్లూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త–విద్య :** జిల్లాల్లోని అపస్మా పాఠశాలల నిర్వాహకులకు శనివారం నగరం లోని స్థానిక ఏసీనగర్‌లోని శ్రీ వివేకానంద పాఠశాలలో ఈఎస్ఐ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి, ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ కె.రాము, నెల్లూరు ఈఎస్ఐ మేనేజర్ శివాజీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ రాము మాట్లాడుతు ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఈఎస్ఐ ద్వారా అనేక లాబాలను చేకూరుతాయన్నారు. ప్రమాద భీమా పాలసీ, వలన కలిగే ప్రయోజనాలను వివరంచారు. అనంతరం పాఠశాలల నిర్వాహకులు అడినిన ప్రశ్నలకు ఆయన సమాదానాలు ఇచ్చారు. అనంతరం అపస్మా నాయకులు ఈఎస్ఐ అధికారులను ఘనంగా సన్మానించారు. అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ అధ్యకృతన జరిగిన ఈ సదస్సులో జిల్లా కార్యదర్శి రామ్మెహన్‌రెడ్డి, కోశాధికారి కృష్ణారావు, ప్రభాక ర్,సలహాదారులు వెంకట్రామయ్య, నగర అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి లతోపాటూ జిల్లాలోని కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## టీచర్ పోస్టులలో మెథడ్స్ కాంపిటేటివ్ అకాడమీ హవా



**కావలి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 2025 మెగా డీఎస్సీ కు సంబంధించి మెరిట్ జాబితాను విడుదల చేయడం జరిగింది. ఈ మెరిట్ జాబితాలో కావలి మెథడ్స్ కోచింగ్ అకాడమీ అద్భుతమైన ఫలితాలను సాధించడం జరిగింది. సందర్భంగా శనివారం అకాడమీ డైరెక్టర్ ఐ.శ్రీ లక్ష్మీ మాట్లాడారు సెకండ్ గ్రేట్ టీచర్ విభాగంలో కే .దినేష్,94.41 మార్కులతో రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకుతో పాటు జిల్లాలో 2, 3 ,6 ,9 ,13, 14 మొదలైన ర్యాంకులను కైవసం చేసుకోవడంతో పాటు దాదాపుగా 50 శాతం పైగా పోస్టులు సాధించడానికి అవకాశం ఉందన్నారు ప్రకాశం, చిత్తూరు ,కర్నూలు, కడప జిల్లాల్లో దాదాపుగా 50 పైగా పోస్టులు సాధించడానికి అవకాశం ఉందన్నారు పాఠశాల సహాయకులు సోషల్ స్టడీస్ విభాగం లో మేలింగి బాబు 85మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంతో పాటు ఈ సంస్థ 4 ,5 ,7 ,9 ర్యాంకులు మరియు ప్రకాశం జిల్లాలో వి లక్ష్మీ కోటేశ్వరి నాలుగో ర్యాంకు జి రేఖ ఏడో ర్యాంకు సాధించడం జరిగిందన్నారు పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ సాంఘిక శాస్త్ర విభాగంలో జోన్ 3 లో సిహెచ్. శ్రీనివాసులు నాలుగో ర్యాంకు సాధించడం జరిగిందన్నారు ఉకోటి.వెంకటేష్ సాంఘిక శాస్త్ర విభాగంలో మూడు పోస్టులు సాధించడం జరిగిందన్నారు,ఎస్ రత్న శ్రావణి మూడు పోస్టులు సాధించడం జరిగిం దన్నారు పాఠశాల సహాయకులు గణిత శాస్త్ర విభాగంలో బండ్ల భార్గవి 83.17 మార్కులతో జిల్లా తృతీయ స్థానంతో పాటు ఈ సంస్థ 4,5 ,8 ,10 ,11 ర్యాంకులతో పాటు దాదాపుగా 40 శాతం పోస్టులు సాధిం చడానికి అవకాశం ఉందన్నారు మండవ నవ్య ,బండ్ల భార్గవలు ఒక్కొక్కరు మూడు పోస్టులు సాధించటం జరిగిందన్నారు. పరుసు బాలకృష్ణ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ విభాగంలో గణితం జోన్ 3 లో6వ రాంక్ సాధించడం జరిగిందన్నారు పాఠశాల సహాయకులు తెలుగు విభాగం లో ఎస్.అంజలి కుమారి గుంటూరు జిల్లాలో 83.70 మార్కులతో రెండవ ర్యాంకు తో పాటు పోస్ట్ గ్రాడ్ డేట్ టీచర్ విభాగం జోన్ 3 లో మూడో ర్యాంకు ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ విభాగంలో నాలుగో ర్యాంకు సాధించి మూడు పోస్టులు సాధించడం జరిగిందన్నారు ఏడుంబాకుల శ్రీ లేఖ ఈ విభాగంలో నెల్లూరు జిల్లాలో ఉత్తమ ర్యాంకు సాధించడం జరిగిందన్నారు పాఠశాల సహాయకులు ఆంగ్లములో మేలింగ్ బాబు 84.77 మార్కులతో జిల్లా మూడవ ర్యాంకుతో పాటు ఈ సంస్థ 5, 7 ,13 ర్యాంకులను సాధించడంతోపాటు దాదాపుగా 30 శాతం పైగా పోస్టులు సాధించడం జరిగిందన్నారు మేలింగ్ బాబు ఇంగ్లీషు ,సో స్టడీస్ , ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ 80 మార్కులు తో మూడు విభాగాలలో ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. పాఠశాల సహాయకులు ఫిజికల్ సైన్స్ విభాగంలో ఎన్.బి పెంచలమ్మ 77.17 మార్కులతో ఏడవ ర్యాంకుతో పాటు దాదాపు 40 శాతం సాధించటం జరిగిందన్నారు పాఠశాల సహాయకులు బయాలజీ విభాగంలో జి.శ్యాంప్రసాద్ ఈడబ్ల్యూఎస్ క్యాటగిరి లో రెండవ ర్యాంకు తో పాటు అద్భుతమైన ఫలితాలను సాధించటం జరిగింద న్నారు ఈ విజయానికి కారకులైన అధ్యాపకులకు నమస్కరిస్తూ మరొకసారి విద్యార్థులందరికీ హార్దిక శుభాకాంక్షలు డైరెక్టర్ ఐ. శ్రీలక్ష్మి తెలియజేశారు

## సింహ వాహనం పై వెంకయ్య స్వామి విహారం



**వెంకటాచలం,ఆగష్టు 23,ప్రభాతవార్త:** ఆరాధన ఉత్సవాలు భాగంగా శనివారం ఆరొవ రోజు వెంకయ్య స్వామిని సింహ వాహన సేవపై ఆశీనులు చేసి ప్రత్యేక పూజల అనంతరం మేనతాళాలు మంగళవాయిద్యాల నడుమ అశ్వ వాహన సేవ పై వెంకయ్య స్వామి ఆశీనులు చేసి గ్రామంలో భక్తులకు ధర్శనం ఇచ్చారు.ఆలయాన్ని వివద పుష్పాల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.సింహ వాహపసేవ ఉభయకర్తలుగా శ్రీ వేమూరు కిషోర్ కుమార్,వేమూరు నాగ వెంకట అరుణలత,శ్రీ వేమూరు వెంకటసాయి సాత్విక్ ఉభయకర్తలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం,రాత్రిభక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినవారు శ్రదేవి రాఅండ్ బాయిల్డ్ రైస్ మిల్,నెల్లూ్లరు.గ్రా మోత్సవం ముందు వివిధ రకాల దేవత మూర్తులు వేశాదారణతో నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు.ఓం నారాయణ ఆది నారాయణ అంటూ భక్తులు వెంకయ్య స్వామి నామస్మరణతో గొలగమూడి గ్రామం మారు మ్రోగింది.ఉత్సవం ముందు భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు,వాటర్ ప్యాకెట్లు ప్రసాదాలు అందజేశారు మహిళలు పాల్గొని స్వామివారికి కర్పూర నీరాజనం,టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

**రాత్రి వైభవంగా గరుడ వాహన సేవ** విద్యుత్ కాంతులు,వివిధ రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరించి గరుడ వాహన సేవపై ఆశీనులు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో స్వామి వారిని అత్యంత వైభవంగా గరుడ వాహనం నిర్వహించారు.ఉభయకర్తలుగా శ్రీమతి బి.వి లక్ష్మీ,శ్రీ హేమంత్ రెడ్డి నెల్లూరు.వ్యవహరించారు.రాత్రి ఆశ్రమముచే ఏర్పాటు చేయబడిన పౌరాణిక నాటకము శ్రీ కృష్ణ తులాభారం

**నేడు ఆరాధన ఉత్సవాల్లో** ఉదయం 9 గంటలకు సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చెంద్రమోహన్ రెడ్డి పట్టు వస్త్రాల సమర్పణ.ఉదయం 10 గంటలకు రథోత్సవం రాత్రి 8 గంటలకు తెప్ప మహోత్సవం మధ్యాన్నం మరియు అన్న సంతర్పణ స్వర్గీయ కట్టం రెడ్డి విజయమోహన్ రెడ్డి గారి సతీమణి విజయలక్ష్మీ ఏర్పాటు చేయనున్నారు.రాత్రి గయోపాఖ్యానం సత్య హరిష్‌చెంద్ర నాటకాలు ఏర్పాటు చేయనున్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం చిరస్మరణీయం



**బుచ్చి ఆగష్టు 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం తహ సిల్దారు కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జ యంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్ఐ శాంతి ప్రియ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం నేటి యువ తకు ఆదర్శమని అన్నారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు కార్యాలయం సిబ్బంది పాల్గోన్నారు.

## జెడ్పీలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ జెడ్పిసీఈవో జై మోహన్ రావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పరిపాలనా అధికారులు, జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి, డిఆర్ఓ ఓ హుస్సేన్ సాహెబ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డీఆర్‌డీఏలో ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డీఆర్‌డీఏలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి, డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్ డీ ఏ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పీలో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23, ప్రభాతవార్త** స్వర్ణఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో "మా న్సూన్ హై జన్" అనే థీమ్ తో జిల్లా ప్రజా పరి షత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ ,జడ్పీ సీ ఈ ఓ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభు త్వ ఉద్యోగులు వారు పని చేసే కార్యాలయాల పరి సరాలు శుభ్రంగా ఉంచుకొని మార్గదర్శకులుగా నిల వాలని అనంతరం కార్యాలయంలోని అన్ని సెక్షన్ లను తనిఖీ చేసి పరిపాలధికారులకు పరిసర ప్రాం తాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జెడ్పిటిసి సభ్యులు లక్ష్మి ప్రసన్న, జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ జె. మోహన్ రావు, అందరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 23, ప్రభాతవార్త** ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా జిల్లా ,కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ,హుస్సేన్ సాహబ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తమ సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## అర్హత గల ప్రతి ఒక్కరిని రాజ్యాంగబద్దంగా ఓటర్లుగా చేర్చేందుకు కృషి చేయండి : ఆర్డీఓ నాగ సంతోష్ అనూష



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగస్టు 23, ప్రభాతవార్త** అర్హత ఉన్న వా రందరిని రాజ్యాంగబద్దంగా ఓట ర్లుగా నమోదు చేసేందుకు బీఎ ల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు కృషి చేయాలని నెల్లూరు ఆర్డీఓ ఎన్ఎస్ అనూష విజ్ఞప్తి చేశారు. 118 నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతిని ధులతో సంబంధిత అధికార యంత్రాంగంతో నెల్లూరు ఆర్డీఓ ఎన్ఎస్ అనూష, తన ఛాంబర్‌లో సమావే శమయ్యారు. ఈ సమావేశంలో అజెండాలో పొందుపరిచిన, ఓటర్ల చేర్పులపై బీఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల పాత్ర, అన్ని పోలింగ్ బూత్‌లలోని ఓటర్ల జాబితాలను పరిశీలించి ఒకే ఓటరుకు రెండు మూడు చోట్ల ఓటు హక్కు లేకుండా చర్యలు, ప్రత్యేక శిబిరాల ద్వారా ఓటరు నమోదుకు అవకాశం, 1200 లోపు ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్‌ల విభజనకు సంబంధించిన అంశంపై చర్చ, ఖచ్చితమైన తుది ఓటర్ల జాబితా రూపకల్పన, తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. నెల్లూరు రూరల్ తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ జమీర్, టీడీపీ నుంచి జిల్లా మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, కాకుపల్లి శివ, బీఎస్పీ నుంచి శ్రీరామ్, బీజేపీ నుంచి బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కావలిని ప్రత్యేక జిల్లా కోరుతూ కరపత్రలు ఆవిష్కరణ



**కావలి, ఆగస్టు 23 ప్రభాతవార్త:** కావలిని జిల్లాగా ప్రకటించాలని కోరుతూ కావలి జిల్లా సాధన సమి తి సభ్యులు శనివారం కావలి పట్ట ణం లోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్ర హానికి పూలమాలవేసి అనంతరం కరపత్రాలను ఆవిష్కరించడం జరి గింది ఈ సందర్భంగా కావలి జిల్లా సాధన సమితి సభ్యులు మాట్లా డారు. కావలి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించడానికి, కావలి జిల్లా ఏర్పడితే జరిగే అభివృద్ధి, కావలి జిల్లాగా ఏర్పడకపోతే జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి ఈ కరపత్రాన్ని విడుదల చేస్తున్నట్లు కావలి జిల్లా సాధన సమితి సభ్యులు తెలిపారు జిల్లాల పునర్వ్యవస్థీకరణలో నెల్లూరు జిల్లా తీవ్రంగా నష్టపో తుందని అందులో భాగంగా కావలి ప్రాంతం మరింతగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్య త్తులో ఎటువంటి పరిశ్రమలు లేని పోర్టులు లేని ప్రాంతంగా మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కావలి, కందుకూరు,ఉదయగిరి,కోవూరు మరియు ఆత్మకూరులోని ఉత్తర ప్రాం తాలును కలిపి కావలి జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది కావలి జిల్లా కావడానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు, అనుకూలతలు మెండుగా ఉన్నాయని అన్నారు. విశాలమైన సముద్ర తీరము, నేష నల్ హైవే, రైల్వే మార్గం, ముంబై జాతీయ రహదారి వంటి అనుకూలతలు, విశాలమైన ప్రభుత్వ భూ ములు, పేరెందుకు గన్న విద్యాసంస్థలు, దగదర్తి ఏర్పోర్ట్, బిట్రగుంట రైల్వే హబ్, తదితర అనుకూలతలు ఉన్న ఈ సమయంలో కావాలని జిల్లాగా ప్రకటించాలని కోరారు. కావలి జిల్లాగా ఏర్పడకపోతే భవిష్యత్తులో విద్యార్థులు ఇతర జిల్లాలకు నాన్ లోకల్ గా మారి ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంది. జిల్లాక ఏర్పడితే వచ్చే పరిశ్రమలు విద్యార్థులకు అపారమైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయన్నారు రాజకీయంగా మంత్రివర్గంలో స్థానం లభించడం వలన జిల్లా అభివృద్ధికి కావలసినటువంటి నిధులు పుష్కలంగా వస్తాయన్నారు అనేక యూనివర్సిటీలో పేరింటికి కన్నా విద్యాసంస్థలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కావలి జిల్లాగా ఏర్పడడానికి ఇది మంచి అనుకూలమైనటువంటి సమయం అని కావలి ప్రాంత ప్రజలు ప్రముఖులు అన్ని రంగాల ప్రజలు కావలి జిల్లా కోసం జరిగే ఉద్యమంలో పాల్గొంచుకోవాలని పిలుపు నిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కావలి జిల్లా సాధన సమితి సభ్యులు పులి చక్రపాణి,కరవది భాస్కర్,పులి రజిని, అఖిల గుంట రమేష్, గుడిపల్లి వేణు, మాకన కిషోర్, సిద్దు, ఐజాక్, దానియేలు తదితరులు పాల్గొన్నారు